


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 30 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 69 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావుకు ఊరట



# ట్రంప్ చెప్తే యుద్ధం ఆపుతావా?

**అఖిల పక్షాన్ని ఎందుకు పిలవలేదు?**
**భారతీయుల ఆత్మగౌరవం ట్రంప్ దగ్గర తాకట్టు**
**హైదరాబాద్ తయారీ క్షిపణులే దేశ గౌరవాన్ని నిలిపాయి**
**మోదీ ఇతర దేశాల్లో కొన్న రాఫెల్స్‌ను పాక్ కూల్చేసింది**
**ఎన్నికల లబ్ధి కోసమే తిరంగా ర్యాలీ.. మోదీ చెల్లని నాణెం**
**జైహింద్ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**

"యుద్ధం చేయాలంటూ వీర తిలకం దిద్దితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పాడని యుద్ధం విరమించడం.. బుద్ధిమంతుడికి సద్ది కడితే బొడ్రాయి కాడ భోంచేసి బోర్లబొక్కల పడుకున్న చందంగా ఉంది" అని ప్రధాని మోదీని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. "మోదీ కాలం చెల్లిన నాణెం.. రద్దయిపోయిన వెయ్యి రూపాయల నోటు లాంటోడు. ఆయన వల్ల దేశ గౌరవం నిలబడదు. ఆయన ఈ దేశాన్ని యుద్ధంలో గెలిపించడు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఓవైపు పాక్‌ను మరోవైపు చైనాను ఓడించి ప్రపంచ దేశాల ముందు భారత్‌ను నిలబెడతారు" అని ఆయన వ్యాఖ్యానించారు. యుద్ధమైనా.. దేశభద్రత అయినా బీజేపీకి రాజకీయమేనని ఆరోపించిన సీఎం.. ఎన్నికల లబ్ధి కోసమే మోదీ తిరంగా ర్యాలీ పేరుతో బయలుదేరి రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. "యుద్ధంలో చనిపోయిన సైనికుల కోసం ఆలోచించారా? పహల్గాం బాధితుల గురించి.. పాకిస్థాన్ దాడిలో కశ్మీర్‌లో చనిపోయిన పౌరుల గురించి ఆలోచించారా? దేనికోసం తిరంగా ర్యాలీ చేస్తున్నారు?" అని ఘాటుగా ప్రశ్నించారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బాచుపల్లిలో గురువారం 'జైహింద్ ర్యాలీ' నిర్వహించిన సీఎం.. దేశ సైనికుల ఆత్మగౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**- ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణకు మొదటి స్థానం.. సాదాబైనామాలపై త్వరలోనే నిర్ణయం!**
**-2 నుంచి కొత్త గ్రామపాలన అధికారుల నియామకాలు -మంత్రి పొంగులేటి**
**-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో.. కలెక్టర్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**వరంగల్, మే 29 (అక్షరం న్యూస్) :**
నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి కొండా సురేఖతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను విక్రయించేవారిపై పీడీ చట్టాన్ని ప్రయోగించాలన్నారు. అంచనాలకు మించి 160్న ధాన్యం దిగుబడి వచ్చిందని.. యాసంగి, వానాకాలం పంటలను కలిపి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 85్న ధాన్యం సేకరణ



# కిషోర బాలికల సంక్షేమమే ధ్యేయం

'ఇందిరమ్మ అమృతం'తో పౌష్టికాహారం
ఖనిజ సంపద దోపిడీకి కేంద్రం కుట్ర
నక్సల్స్ పేరుతో ఆదివాసీల ఎన్‌కౌంటర్: మంత్రి సీతక్క

**కొత్తగూడెం, మే 29 (అక్షరం న్యూస్)**
కిషోర బాలికల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం పథకానికి శ్రీకారం చుట్టిందని మంత్రి సీతక్క తెలిపారు. గురువారం కొత్తగూడెంలో ఈ పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన సభలో సీతక్క మాట్లాడారు. 14-18 ఏళ్ల వయసు కలిగిన బాలికల్లో రక్తహీనతను తగ్గించడంతోపాటు వయసుకు తగిన బరువుండేలా చూడాలన్న ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశామని చెప్పారు. భద్రాద్రి, ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ మూడు జిల్లాల్లో 50,269 మంది కిషోర బాలికలకు చిరుధాన్యాలతో తయారు చేసిన పట్టీలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్తులో ఆశా వర్కర్ల జీతాలను పెంచి, వారి ఉద్యోగాన్ని రెగ్యులరైజ్ చేస్తామని తెలిపారు. కాగా,



# కాళేశ్వరం లేకున్నా రికార్డు వరి పంట

**ధాన్యం ఉత్పత్తిలో దేశంలో తొలి స్థానం తెలంగాణదే..**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో మంత్రి ఉత్తమ్**

**కరీంనగర్, మే 29(అక్షరం న్యూస్):**
ఖరీఫ్, రబీ సీజన్లలో 285 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి చేసి తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం కారణంగా 3బ్యారేజీల్లో నీటి ని నిలపలేని పరిస్థితి నెలకొందని.. అయినా అత్యధిక వరిధాన్యం పండించి,



# జూలైలోనే 'స్థానిక' సమరం!

**ఎన్నికలకు రంగం సిద్ధం**
**జూన్ చివర్లో నోటిఫికేషన్!**
**ఆగస్టు రెండో వారం నాటికి ప్రక్రియ పూర్తికి యోచన**

**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. జూలైలోనే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. జూన్ చివరివారంలో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆగస్టు రెండో వారం నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై సంబంధిత అధికారులకు మౌఖిక ఆదేశాలు వెళ్లాయని తెలిసింది. ఇప్పటికే ఓటర్ల జాబితా, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పనులు ఓ కొలిక్కి వచ్చాయి. వీటన్నింటిపైనా ఉన్నతాధికారులు మరోసారి సమీక్ష నిర్వహించనున్నారు.



# ట్రంప్ చెప్తే యుద్ధం ఆపుతావా?

బాచుపల్లిలో వీఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకూ సాగిన ర్యాలీలో సీఎంతోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. "దేశభద్రతకు సంబంధించిన అంశాల్లో రాజకీయాలకతీతంగా మనమంతా కలిసి ఉండాలి. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు అని కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీ, ఖర్గే మాకు ఉద్బోధించారు. దేశం మీద, పౌరుల మీద దాడి చేసినప్పుడు ప్రధానికి అండగా నిలబడి.. 'యుద్ధం చేయండి, మీ నిర్ణయాలను సమర్థిస్తామ'ని ఆనాడు అఖిలపక్షంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా చెప్పింది. నాలుగు రోజుల తర్వాత ఎవరికి ఎవరు లొంగిపోయారో తెలియదు కానీ అర్ధాంతరంగా అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ బయటికి వచ్చి 'యుద్ధాన్ని ఆపేసినా.. భారత్‌ను బెదిరించినా' అనే పరిస్థితి వచ్చింది" అని సీఎం ధ్వజమెత్తారు. పాకిస్థాన్ మనపై దాడి చేసినప్పుడు యుద్ధం చేయడానికి అఖిలపక్షంతో చర్చించిన మోదీ.. యుద్ధం ఆపాలనుకున్నప్పుడు ఎందుకు అఖిలపక్ష భేటీ నిర్వహించలేదని నిలదీశారు. "ఇది నీ సొంత వ్యవహారం కాదు.. మీ పార్టీ వ్యవహారం కాదు. దేశ భద్రతకు సంబంధించిన విధానం. యుద్ధం విరమించడం ద్వారా 140కోట్ల భారతీయుల ఆత్మ గౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెట్టి, గొప్పల కోసం బీజేపీ వాళు ఉపన్యాసాలిస్తున్నారు" అని విమర్శించారు. దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదన్నారు. భారత సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని, రాజకీయాలకు అతీతంగా తాము మద్దతిచ్చామని సీఎం గుర్తుచేశారు.

నాడు ఇందిర తెగువ..

'నాయకత్వం అంటే ఆషామాషి కాదు.. యుద్ధం అంటే ఉపన్యాసాలు ఇచ్చుడు కాదు. యుద్ధం అంటే ధైర్యం ఉండాలి. యుద్ధతంత్రం ఉండాలి. యుద్ధనీతి ఉండాలి. గుండె ధైర్యం ఉండాలి. గుండెలో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడు. చైనా అతి తెలివితేటలు ప్రదర్శిస్తే 1967లో ఆ దేశంతో (నాథులా పాస్ వద్ద) జరిగిన సంఘర్షణలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చైనాను ఓడించి ప్రపంచ దేశాలకు సందేశాన్నిచ్చారు" అని వ్యాఖ్యానించారు. మోదీ హయాంలో గల్వాన్‌లో మన కర్నల్ సంతోష్‌ను పొట్టన పెట్టుకుంటే ఏమీ చేయలేకపోయామని ఆవేదన వెలిబుచ్చారు. 1971లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించినా.. నాటి ప్రధాని ఇందిర వెరవలేదని, పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేశారని గుర్తుచేశారు. పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో హైదరాబాదులో తయారుచేసిన క్షిపణులే దేశ గౌరవాన్ని నిలబెట్టాయని.. మోదీ వేరే దేశం నుంచి కొన్న రాఫెల్ యుద్ధ విమానాలను పాక్ కూల్చేసిందని వ్యాఖ్యానించారు.

అనేక మంది కాంగ్రెస్ పెద్దలు దేశం కోసం ఆత్మ బలిదానాలు చేశారని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. పహల్గాం కాల్పుల వెనుక ఉన్నవారిని ఇప్పటిదాకా ఎందుకు పట్టుకోలేదని.. కాల్చిన ఉగ్రవాదులు ఎక్కడున్నారో సమాచారం ఎందుకు సేకరించట్లేదని నిలదీశారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించే సమయమే మోదీకి లేదని ధ్వజమెత్తారు. దేశంకోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై బీజేపీ చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. 1971 యుద్ధ సమయంలో ఇందిరాగాంధీ చూపిన తెగువ, స్ఫూర్తిని నేటి ప్రధాని కొనసాగించలేకపోయారని.. ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసే పరిస్థితి ఇప్పటి కేంద్ర సర్కారుదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దుయ్యబట్టారు. పాక్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనుకడుగు వేశారని విమర్శించారు. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

పూర్తయిందన్నారు. సాదాబైనామా విషయం కోర్టులో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గ్రామ పాలన అధికారుల పరీక్షలు పూర్తయ్యాయని, ఉత్తీర్ణులైన వారిని జూన్ 2న విధుల్లో నియమిస్తామన్నారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఆగస్టు 15 వరకు స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

కలెక్టర్లపై మంత్రి ఆగ్రహం

ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. "జిల్లాల్లో ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలే ఉన్నారు. వారిని సమన్వయం చేసుకుని, ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను ఫైనల్ చేయలేరా?" అంటూ నిలదీశారు. "నేను సంతకం చేసి, పంపించిన ప్రొసీడింగ్స్ ఇంట్లో ఫ్రేమ్‌కట్టుకుని పెట్టుకోవడానికా??" అంటూ మంత్రి మండిపడ్డారు. జూన్ 6లోపు ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేయాలన్నారు. ఇళ్ల పథకానికి వయస్సు పరిమితి లేదని చేశారు. అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ విప్ రాంచంద్రనాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# జూలైలోనే 'స్థానిక' సమరం!

గ్రామ పంచాయతీలకే ముందు..!

మూడు స్థానిక సంస్థల్లో మొదట గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో 12,633 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అ?ధికారికవర్గాలు చెబుతున్నాయి. ఈ పంచాయతీలన్నింటి పరిధిలో కలిపి 1,13,500కుపైగా వార్డులున్నాయి. మునిసిపాలిటీల్లో కలిపే పంచాయతీల్లోని వార్డులుపోగా.. మిగతా వాటికి ఎన్నికలు నిర్వహిస్తారు. ఇక 5,817 ఎంపీటీసీ, 567 ఎంపీపీ, 567 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి మినహా 31 జిల్లాల్లో జడ్పీ చైర్మన్లను ఎన్నుకుంటారు.

కాంగ్రెస్‌లో పార్టీపరంగా రిజర్వేషన్లు!

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లులను ఆమోదించి కేంద్రానికి పంపింది. కానీ కేంద్రం పెండింగ్‌లో పెట్టింది. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ నాటికల్లా కేంద్రం నిర్ణయం తీసుకోకుంటే.. ప్రస్తుత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అంటే మొత్తంగా 50శాతం దాటకుండా రిజర్వేషన్లు అమలు చేయాలి. స్థానిక సంస్థల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి.. మిగతా రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలి. ఈ లెక్కన గతంలో బీసీలకు గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 21-22 శాతం, మున్సిపాలిటీల్లో 31శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి. అయితే స్థానిక సంస్థల్లో నేరుగా రిజర్వేషన్లు పెంచలేని నేపథ్యంలో.. పార్టీపరంగా బీసీలకు 42శాతం స్థానాలను కేటాయిస్తామని కాంగ్రెస్ గతంలోనే ప్రకటించింది. ప్రస్తుతం దీనిపై కసరత్తు జరుగుతోంది.

క్యాడర్‌లో జోష్ నింపేందుకు..

మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు వంటి నేతలందరినీ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ సూచించారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. మరోవైపు కాంగ్రెసలో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు అవకాశం ఉన్న పదవులను భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. తద్వారా క్షేత్రస్థాయి క్యాడర్‌లో ఉత్సాహం నెలకొంటుందని భావిస్తున్నారు. ఇక రాష్ట్రంలో ఇటీవలి రాజకీయ పరిణామాలు కూడా స్థానిక ఎన్నికల్లో కలిసి వస్తాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.

## జూన్ 3నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు

**జూన్ 3నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు**

**అసైన్డ్ భూముల్లో పొజిషన్‌లో ఉన్న వారికి పట్టాలు**

**సమీక్షలో భట్టి, తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి**




ఖమ్మం, మే 29 (: వచ్చేనెల 3 నుంచి 20వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సులు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళు, భూ భారతి, వర్షాకాలం వ్యాధులు, విత్తనాలు, ఎరువులు తదితర అంశాలపై ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన సమీక్షలో వారు మాట్లాడారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే అధికారులదే బాధ్యతన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున అర్హులైన నిరుద్యోగులకు, యువతకు రాజీవ్‌యువ వికాసం కింద మంజూరు పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో విజయవంతంగా చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో అసైన్డు భూములు సాగుచేస్తూ పొజిషన్‌లో ఉన్న పేద రైతులకు పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే విధి విధానాలను ప్రకటిస్తుందని తెలిపారు.

## కేసీఆర్ కుటుంబం మరో కొత్త సినిమా.. యెన్నం సెటైరికల్ కామెంట్స్



హైదరాబాద్, మే 29:

బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. కల్వకుంట్ల ఫ్యామిలీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెరతీశారంటూ మండిపడ్డారు.

భారత దేశం కర్మ భూమి అని.. ఇక్కడి పాపలకు ఇక్కడే శిక్ష అనుభవించాలన్నారు. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారని.. అందులో కవిత పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది అంటూ కల్వకుంట కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని అప్పుడే చెప్పానన్నారు. పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు ప్రజలకు రుద్దారని ఫైర్ అయ్యారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని అన్నారు.

అధికారంలోకి రావడానికే కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే, మహేందర్ రెడ్డిని గెంటేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేల మంది గొంతులు తడిగుడ్డతో కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం కొత్త సినిమా చూపిస్తోందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. పాలనకు కేటీఆర్ అనర్హుడని కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహం కోసం చూస్తున్నారన్నారు. కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

కవిత లేఖతో స్పష్టం: ఆది శ్రీనివాస్

%కరీంనగర్: డాడీ డాటర్ లేఖపై ప్రజల్లో చర్చ జరుగుతోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కవిత లేఖతో కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని ప్రజలు గ్రహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరును ప్రజలు మెచ్చుకుంటున్నారని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు నిజమే అని కవిత లేఖతో స్పష్టమైందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



## కిషోర బాలికల సంక్షేమమే ధ్యేయం

పలు రాష్ట్రాల్లో ఉన్న అపార ఖనిజ సంపదను దోచుకునేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని సీతక్క ఆరోపించారు. భద్రాద్రి జిల్లా కిన్నెరసాని ఆశ్రమ క్రీడా పాఠశాలలో ఆదివాసీ కాంగ్రెస్ భూన్‌యాది కార్యకర్తల సమ్మేళన శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడారు. ఎన్‌కౌంటర్ పేరుతో ఆదివాసీలను హతమార్చి, వారి మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమని ధ్వజమెత్తారు.

## కాళేశ్వరం లేకున్నా రికార్డు వరి పంట

తెలంగాణ రికార్డు సృష్టించిందన్నారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉత్తమ్ అధ్యక్షతన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో కూడా ఏనాడు ఈ స్థాయిలో వరి పండలేదన్నారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నామన్నారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి కేసీఆర్‌కు నోటీసులు పంపించిందన్నారు. కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టంచేశారు. ఎస్సారెస్పీ, జూరాల, నిజాంసాగర్ తదితర ప్రాజెక్టుల్లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు అధికారికంగా ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మం త్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావుకు ఊరట

ఢిల్లీ : సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఆయనను అరెస్టు చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రభాకర్ రావుకు పాస్ పోర్టు ఇవ్వాలని ఆదేశించింది. పాస్ పోర్టు వచ్చిన 3 రోజుల్లో ప్రభాకర్ రావు భారత్ కు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు.

తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే తాను భారత్ కు తిరిగి వస్తానని కోరుతూ గతంలో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు మే 2వ తేదీన హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పును ప్రభాకర్ రావు మే 9వ తేదీన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలేనని, చికిత్స నిమిత్తమే అమెరికా వెళ్లాలని కోర్టుకు వివరించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దేశానికి తిరిగి వస్తానని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై ఇవాల విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆయనపై కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశిస్తూ తదుపరి విచారణ ఆగస్టు 5కి వాయిదా వేసింది.

### నాణ్యత ప్రమాణాలు పెంచి

## వినియోగదారులను నిలుపుకోవాలి

**నూతన గనులను సాధించుకోవడానికి**

**కృషి చేయాలి**

**పని సంస్కృతిలో మార్పునకు**

**కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి**

**కోలిండియా, సింగరేణి పై కేంద్ర బొగ్గు**

**మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష**

**పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్**

**కొత్తగూడెం/ హైదరాబాద్ మే 29 (అక్షరం న్యూస్)**

రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు.

ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి,లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి, పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.

సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు. మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని, అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని, ప్రతి నెలా ఆరోగ్య శ్రీ, డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు. సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రి  కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సమీక్ష లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఎరువుల, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు. సమీక్ష లో రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, అసైన్మెంట్ భూములలో పొజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు. సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం



పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు.

నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు.  మిగిలిన 1433 పైగా దరఖాస్తులో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం, సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని, ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు. రాబోయే వానాకాలం లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై పటిష్టమైన విజిలెన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కోర్టు స్టే తొలగిన వెంటనే సుజాత నగర్ పైలెట్ మండలంలో సాధా బైనామా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించాలని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ధాన్యం కోత విధిస్తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని, యాసంగి సీజన్ లో కొంత ఇబ్బంది జరిగిందని, వచ్చే సీజన్ లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూలి గత ప్రభుత్వం లో గృహలక్ష్మి క్రింద బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించి డబ్బులు రాకుండా నిలుపుదల అయిన వాటికి ఇల్లు పూర్తి చేసే విధంగా డబ్బులు మంజూరు చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో వైద్యుల కొరత ఉన్నదని, 100 పడకల ఆసుపత్రికి అనుగుణంగా వైద్యులను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## తల్లాడ లో తిరంగా ర్యాలీ..







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మరియు స్వచ్ఛంద సంస్థ లు అయిన లయన్స్ క్లబ్బులు  తల్లాడ లో గురువారం  తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు తెలుపుతూ త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి జాతీయవాదుల ఆధ్వర్యంలో మన సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తల్లాడ పట్టణంలోని  గొల్లగూడెం నుండి  నారాయణపురం గ్రామంలోని  పెద్ద రామాలయం వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఐ పార్టీ మేధావులు విద్యార్థులు మహిళలు తదితరులు ఈ ర్యాలీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరంగా ర్యాలీ

తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు  ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని వర్గాలకు చెందిన జాతి వాదులందరూ జాతీయ జండాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి రమేష్,ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, బాలాజీ నాయక్, గాదె కృష్ణారావు,సాయి చంద్, రాయల రమేష్,పలు సంఘాల, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లి బాబు యాదవ్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండి ఉపేందర్-సుజాతల కూతురు. చి. హాసిని పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవిని ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముచ్చటించిన వారు అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రతి ఒక్కరూ భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాజీవ్ యువ వికాసం అర్హులైన వారికి మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయ్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీ నర్సు, సామినేని మోహన్ రావు, చల్ల పెద్ద మల్లయ్య  వల్లం కొండ బ్రహ్మం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు, బాదావత్ నాగరాజు, అంబడిపూడి సత్యం, పల్లె వెంకట రాములు, బత్తుల ఏడుకొండలు, చల్ల చిన్న మల్లయ్య, బంధుమిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 30 రోజుల లోపు రావలసిన బకాయి వివరాలు అందించాలి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

కో-ఆపరేటివ్ సొసైటీల నుండి రావలసిన నగదు బకాయి వివరాలు 30 రోజుల లోపు అందించాలని కోపరేటివ్ సొసైటీ జూనియర్ ఇన్స్పెక్టర్/ లిక్విడేటర్ ఎస్.డి. అఖిలా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రఘునాధపాలెం మండలంలోని పంగిడి ఎస్టీ మహిళ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను అలాగే ఖమ్మంకు చెందిన శ్రీ కనకదుర్గ స్టోన్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, డిస్ట్రిక్ట్ పారామెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ లను లిక్విడేషన్ చేయడానికి తనను లిక్విడేటర్ గా  జిల్లా  సహకార అధికారి తెలంగాణ సహకార సంఘంలో చట్టం 1964 ప్రకారం నియమించారని తెలిపారు. ఈ మూడు కో ఆపరేటివ్ సొసైటీలకి సంబంధించి ఎవరికైనా నగదు రావాల్సినది ఉంటే తగిన ఆధారాలతో లిక్విడేటర్ కు 30 రోజులలోగా జిల్లా సహకార అధికారి కార్యాలయం, ఖమ్మం పాత డిఆర్డిఏ ఆఫీస్ పక్కన కలిసి సమర్పించాలని లేనియెడల చెల్లింపులు ఏమీ లేవని భావించ బడుతుందని, గడువు లోపు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే చెల్లింపులకు పరిశీలిస్తామని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9676900083 నందు సంప్రదించాలని అఖిలా బేగం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపయోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి..**
**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు.**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్ధ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్, అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూలి జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూలి మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యులూ.. మీ సామర్థ్యం నిరూపించుకోండి

**చిన్నచిన్న వ్యాధులకు మన వద్దే వైద్యం చేయండి**
**సింగరేణి వైద్య విభాగానికి ఏటా 400 కోట్ల వ్యయం**
**అయినా సరే అన్ని కేసులను రిఫరల్ కి పంపితే ఇక మన నైపుణ్యత ఏమిటి?**
**సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించండి**
**కోవిడ్ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి**
**అన్ని ఏరియాల వైద్యాధికారుల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్**



**కొత్తగూడెం/హైదరాబాద్ మే 29 (అక్షరంన్యూస్)**

సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదు అని సింగరేణి వైద్య శాఖ పై ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు.గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు బస్తాల కొరత రానీయొద్దు..




## అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి.. కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమీక్ష.. సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లకు ఎక్కడ కూడా గోనె సంచుల కొరత రానీయవద్దని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం లోని కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కూన%శీ%నేని సాంబశివరావు, డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, కలెక్టర్లు ముజమ్మీల్ ఖాన్, జితేష్.వీ పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఎస్పీ రోహిత్ రాజ్ దితరులు ప్రసంగించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రసంగిస్తూ.. జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు పూర్తి కానుండడం పట్ల అధికారులను అభినందించారు. ఇంకా ఏమైనా కొద్దిస్థాయిలో మిగిలి ఉన్నా, ఇటీవలి వర్షాలకు తడిసిన ధాన్యం ఉన్నా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. పూర్తిస్థాయిలో గోనె సంచులు అందుబాటులో ఉంచి కాంటాలు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్నప్పుడు ఇంటి నిర్మాణ దశలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పీవీకే 5గని లో కార్మికుల సమస్యలపై అండర్ గ్రౌండ్ విజిట్ చేసిన ఐఎన్ టీయుసి నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం మే 29(అక్షరంన్యూస్)**

పీవీకే 5గనిలో కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్ టీయుసి నాయకులు అండర్ గ్రౌండ్ లోని కంటిన్యూ మైనర్ డిస్ట్రిక్ట్ ను సందర్శించి అక్కడ పనిచేస్తున్న కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటర్ సమస్యలు, బోల్ట్ టింగ్ సమస్యలు,మ్యాన్ రైడింగ్ సమస్యలు, ఈఅండ్ ఎం సమస్యలు ఐఎన్ టీ యుసి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగినది. ఈ సమస్యలను గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మరియు ఏజెంట్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎండీ రజాక్, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సంబమూర్తి, జి. నవీన్, కొమ్ము సాంబయ్య, గన్ శ్యాం, పోశం శ్రీనివాస్, సీతారాం, చిరంజీవి, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తొలిబడి అమ్మ వడి.. మలి బడి అంగన్‌వాడి బడి

**ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం**
**అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్**
**త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు**
**చిన్న, చిరు ఉద్యోగస్తుల కష్టాలు కన్నీళ్లు తుడవటమే ప్రభుత్వ లక్ష్యం**
**మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు 4000 రూపాయలు అందజేత**
**చదువు ద్వారానే ఆడపిల్లల అభివృద్ధి సాధ్యం**

**భద్రాద్రి కొత్తగూడెం మే 29 (అక్షరంన్యూస్)**

ఇందిరమ్మ అమృతం ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్క తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద 6.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ గారు రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల జబ్బులు మరియు పౌష్టికాహార లోపం తలెత్తుతుందన్నారు. వాటిని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్ తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కిలు ఉంటాయని రోజుకు ఒక చిక్కి తిండటం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైం లో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి మరియు శక్తిని పెంపొంచే విధంగా ఈ చెక్కిలు ఉంటాయని మంత్రి తెలిపారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, గౌరవిద్దాం.. వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. అంగన్ వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న బాలామృతం కొంత మార్చి పిల్లలు ఇష్టంగా తినే విధంగా, రుచికరమైన పదార్థాలను వాళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించి బలంగా తయారయ్యాలాగా అందిస్తామన్నారు. అంగన్వాడి సెంటర్ల నుండి దేశ భవిష్యత్ నిర్మాణం అవుతదని మంత్రి అన్నారు. అంగన్ వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు, పెయింటింగ్ ఇటువంటి వాటి ద్వారా పాఠాలు బోధించాలన్నారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ వారు తయారుచేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్రవ్యాప్తంగా చూపెడతామన్నారు. మొట్టమొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు అందించడానికి ఆమోదం తెలుపుతూ నిన్న సాయంత్రం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు.

చిన్న, చిరు ఉద్యోగుల కష్టాలు కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో ఆశ వర్కర్ల జీతాల పెంపు మరియు రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా ఉద్యోగస్తులు సహకరించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అమ్మ, నాన్న మరియు ఉపాధ్యాయులు ఈ ముగ్గురు మాత్రమే కీలకమని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు 4 వేల రూపాయలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లితండ్రులు లేని పిల్లలు బాధపడొద్దని ఇంత పెద్ద ప్రభుత్వం మీ వెంట ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన 74 లక్షల 64 వేల రూపాయల చెక్కును పిల్లలకు మంత్రి అందజేశారు.

అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రెండు లక్షల రూపాయలు ఆమోదానికి కృషిచేసిన మంత్రి సీతక్కను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు అంగన్వాడీ టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, జిల్లా అధికారులు, అంగన్వాడి టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 31న చలో హైదరాబాద్

## చెడు వ్యసనాలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర..

### డివైఎఫ్ఐ వైరా పట్టణ కార్యదర్శి నాగుల్ పాషా.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29/ వైరా (అక్షరంన్యూస్)**

చెడు వ్యాసనాలు వద్దు పోరాటాలే ముద్దు అనే నిదానంతో మే 30 ఎర్రుపాలెం మండలం జమాపురంలో సైకిల్ యాత్ర ప్రారంభం.కానున్నది స్థానిక వైరా పట్టణ ప్రచారంలో భాగంగా ఈనెల 30వ తారీకున ఎర్రుపాలెం మండలం జమలాపురం లో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటూ, అదే విధంగా యువతను గంజాయి, డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ ,చెడు వ్యసనాలు, నుండి కాపాడేందుకు మరియు చైతన్యం చేసేందుకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 200 గ్రామాలు సైకిల్ యాత్రకి సిద్ధం అవుతు ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతపై నిర్లక్ష్యం ధోరణి కూడా వీడనాడాలని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అర్హులైన యువత యువకులు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డివైఎఫై యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. డివైఎఫ్ఐ బృందం జూన్ 8 వ తారీకు వైరా టౌన్లోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని వైరా మండలంలో ఉన్న యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

### రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయరి... జర్నలిస్టులకు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి పిలుపు ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)**

ఈనెల 31న హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో జరిగే టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్ ) 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు.

టియుడబ్ల్యు జే (టి జే ఎఫ్ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భ ంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టుల కృషి మరువలేని దాన్ని, జర్నలిస్ట్ యూనియన్ గా ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వపి ాస్తున్నామని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులో పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరం తరం పనిచేస్తుందని, పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్య దర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, శ్రీధర్ శర్మ,మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, మీడియా ఇంచార్జ్ తిరుపతి రావు, నాయకులు పోన్నె బోయిన పానకాల రావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, మోహన్ ,సాయి, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మే 29 :**

మండలంలోని వెల్లి, ఆశ్వరావుపల్లి, జాపరగూడెం, ఖిలాషాపూర్ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గురువారం సందర్శించారు. కొనుగోళ్లలో జాప్యం జరుగకుండా తొందరగా పూర్తి చేయాల్సిన బాధ్యత నిర్వహాక లపై ఉందని, రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబ, ఎపిఎం సారయ్య, డిఎం హరినాయక్, డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేయాలి... మున్సిపల్ కమిషనర్ చింతా వేణు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 /వైరా (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవలలో భాగంగా జూన్ 2 తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు వంద రోజులు యాక్షన్ ప్లాన్ ద్వారా పనులు నిర్వహించవలసినదిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఉన్నది ఇట్టి ఆదేశముల ప్రకారం వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా కాల్వలు పూడికతీయుట, రోడ్లను శుభ్రపరచుట, మొక్కలను నాటుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకొనుట, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయుట, వర్షాకాలం దృశ్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట వంటి ఇతరత్రా కార్యక్రమాల నిర్వహించి వందరోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ చింతా వేణు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చింతా వేణు , సీనియర్ అసిస్టెంట్ బి నరసింహమూర్తి , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి వెంకట్రావు , జూనియర్ అకౌంటెంట్ సుధీర్ బాబు , శానిటరీ జవాన్లు, డ్రైవర్లు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు




## మహిళా శ్రీ శక్తి టీ స్టాల్‌ను సందర్శించిన .. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 29 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణం నందు కల్లూరు రూట్ లో గల ఎమ్మార్వో ఆఫీస్ ముందుగల మహిళా శ్రీ శక్తి డ్వాక్రా రుణాల ద్వారా మంజూరైన దేవహొత్రేయ శ్రీ టీ స్టాల్ ని సందర్శించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సరదాగా టీ తాగిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి రమేష్, తల్లాడ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దుగ్గిదేవర రవీంద్ర కోడూరు రాము, బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ విద్య పూర్తి చేసి డిగ్రీ చదవాలనుకునే పాలేరు నియోజకవర్గ విద్యార్థినీ, విద్యార్థులకు సువర్ణావకాశం ....

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)**

మన నిజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు మోడల్ డిగ్రీ కళాశాలలో చదివేందుకు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా బోధన ఉంటుంది. సుమారు వందమంది బాలురకు, వందమంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కూడా కలదు. ఈ అవకాశాన్ని మన నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగామంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరుతున్నారు.

### మద్ది ఉపేందర్ రెడ్డి మృతికి మంత్రి పొంగులేటి సంతాపం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం : పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేశారని కొనియాడారు. పాలేరు నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. ఆయన అకాల మృతి తనకు తీవ్ర మనోవేదనను కలిగించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్ధించారు.

### సీజనల్ వ్యాదులపై అవగాహన



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) మే 29:**

సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని డాక్టర్ స్రవంతి అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాదులు, రోటాసెల్లి వ్యాక్సిన్,ఎంఎల్ హె చ్ పి ఏఎన్ఎం. ఆశ కార్యకర్తలకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ ఓ రామ్ కిషన్ సూపర్వైజర్లు సుజన, రజని, సులోచన, సంధ్యారాణి, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులంటే ప్రభుత్వానికి అంత చిన్నచూపా..

### విద్యార్థులు లేరని సాకుతో గురుకులాలు మూసివేత సర్కారుకు తగదు.. ఏఐఎస్ఎఫ్ -ఎస్ఎఫ్ఐ - జార్జి రెడ్డి పిడిఎస్యూ సంఘాల ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి కి వినతి.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా 12 ఎస్సీ గురుకులాలలో జూనియర్ కాలేజీలో మూసివేత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ జార్జిరెడ్డి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మందా సురేష్, ఐయు ప్రభుత్వం డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం. సమకృత కలెక్టరేట్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సమితి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు.

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ పరిధిలోని 12 గురుకులలో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేయాలని నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసుమంచి బాలికలు సత్తుపల్లి బాలురు భద్రాచలం బాలికలు ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో కళాశాల మూసివేత నిర్ణయం తగదు అని అన్నారు, కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఇంటర్ చదువుతున్న పేద మధ్యతరగతి వెనకబడిన వర్గాల విద్యార్థులకు గురుకులాలు ఎంతో ఆసరాగా నిలిచాయని వారి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకులాలు వెతివేయడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే అన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలను ఎత్తివేలన ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర సంక్షేమ అధికారులు ఈ నిర్ణయాన్ని విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలతో పాటు కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గోపి త్రినాధ్ ఉదయ్ అజయ్ ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత, ముందంజ..

## మహమ్మద్ తాజుద్దీన్ బాబాకు సేవ రత్న స్ఫూర్తి అవార్డు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన మహమ్మద్ తాజుద్దీన్ బాబా వివిధ రంగాలలో చేస్తున్న సేవలను గుర్తించి వసంతరా విజ్ఞాన వికాస మండలి వారు సేవారత్న స్ఫూర్తి అవార్డుకు ఎంపిక చేశారు. ఇతను కేవలం ఒక రంగంలోనే కాకుండా గత 18 సంవత్సరాల నుండి ప్రైవేట్ విద్యారంగంలో అధ్యాపకునిగా సేవలు అందిస్తూ అధ్యాపకుల సమస్యలపై పోరాడుతూ ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులను మరియు యువకులను చైతన్య పరచడం నిరాహార దీక్షలు మరియు ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జరిగింది. జాతీయ సేవా పథకం అధికారిగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ మంచి వాలంటీర్లను తయారు చేస్తూ న్యాయవాద వృత్తిలో న్యాయవాదిగా సామాజిక కార్యక్రమాలలో తన వంతు బాధ్యతగా రక్త దానాలు చేస్తూ వివిధ అంశాలపై చైతన్య పరుస్తూ యునైటెడ్ ఫోరం సమాచార హక్కు చట్టం రామగుండం కో కన్వీనర్ గా ఉన్నారు. వీటితో పాటుగా రాజకీయాలలో కూడా చురుకుగా పాలుపంచుకుంటూ మైనార్టీ సమస్యలపై విద్యార్థుల సమస్యలకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం పలు కార్యక్రమాలు చేపడుతూ సామాజిక కార్యక్రమాలలో భాగంగా పేద పిల్లల పెళ్లిళ్లకు తోచినంత సహాయ సహకారాలు అందించడం మొక్కలు నాటడం మొదలైన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నందుకుగాను సేవారత్న స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా జ్యూరీ కమిటీ ప్రకటించడం జరిగింది. సామాజిక కార్యకర్త దేవీ లక్ష్మీ నరసయ్య అభినందించారు.

## మద్దతుధర పెంపు పై ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -29(అక్షరం న్యూస్ )**

,దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలను(ఎంఎస్‌పీ) పెంచుతూ కేంద్ర మంత్రివర్గం, ప్రధాన మంత్రి కీలక నిర్ణయం స్వాగత్తిస్తూ ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణుల తో కలిసి స్థానిక వివేకానంద విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దతు ధరల పెంపు ద్వారా రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ రంగాన్ని స్థిరంగా ఉంచడమే బీజేపీ ప్రధాన లక్ష్యం అని అన్నారు.వరి, పప్పుధాన్యాలు, నూనె గింజలు సహా మొత్తం 14 రకాల ఉత్పత్తులకు మద్దతు ధరలను పెంచింది.అన్నారు.ప్రధాని మోడీ రైతు పక్షపాతి.. పంటలకు కనీసం మద్దతు ధర పెంచడం హర్షణీయంఅన్నారు

దేశ రైతాంగానికి వెన్నెముకగా నిలిచే జవాన్, కిసాన్‌లను మెప్పించే నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని (బీజేపీ) మండల నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమం లోమండల పార్టీ కిసాన్ మోర్చ అధ్యక్షులు వరి వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి మాల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా ఆఫీస్ బేరర్ యేళ్ళ గిరిధర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజ గౌడ్, రమేష్ రెడ్డి, రామ్ గోపాల్, మీసా శంకర్, పట్టణ అధ్యక్షులు మెంగనీ మహేందర్, ప్రధాన కార్యదర్శి బాధ నరేష్, కోలా కృష్ణా,ఉపాధ్యక్షులు గోపీ,తిరుపతి, మహేష్,శ్రీనివాస రావు, బూత్ అధ్యక్షులు భేదుర ప్రశాంత్, ఓరగంటి సత్యం ధీటి సత్తయ్య, మద్దికుంట రమేష్, కాసారపు రవి ,బుర్ర శీను, ప్రవీణ్, అరవింద్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు..

## ఓదెలలో తాగునీటి సౌకర్యానికి 90 లక్షల మంజూరు






**ఓదెల/ పెద్దపల్లి మే 29(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడం కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 90 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ఈ సందర్భంగా 90 లక్షల రూపాయల ట్యాంకు నిర్మాణం మంజూరు ఇస్తూ గురువారం ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు వివరించారు వెంటనే పనులు చేపట్టేందుకు మిషన్ భగీరథ ఈ ఈ మరియు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని అన్నారు అదేవిధంగా మంచినీటి సమస్య గురించి ఓదెల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే వివరించగా ఆ విషయంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టికి తీసుకు వెళ్లడంతో సమస్య పరిష్కరించేందుకు కలెక్టర్ నిధి నుండి 90 లక్షలు మంజూరు చేసినందుకు సంతోషంగా ఉందని ప్రజల దాహం తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల గ్రామ ప్రజలు నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే విజయ రమణారావుకు కలెక్టర్ కోయ శ్రీహర్షకు ధన్యవాదాలు తెలియజేశారు.

### బోనస్ చెల్లింపుల్లోనూ పెద్దపల్లి టాప్..
### మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలి..
### పత్తిపాక రిజర్వాయర్ తో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..
### " పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




**పెద్దపల్లి ప్రతినిధి మే 29 అక్షరం న్యూస్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు - రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి మరియు వానాకాలం పంట సన్నద్ధత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు మరియు సహచర ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు మరియు పలు జిల్లాల కలెక్టర్లతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 1234 కోట్ల రూపాయలు సన్నవడ్లకు బోనస్ గా చెల్లించగా, అందులో 114 కోట్ల రూపాయలు పెద్దపల్లి జిల్లాకే చెల్లింపులు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే, 59 కోట్ల రూపాయలు పెద్దపల్లి నియోజకవర్గానికి బోనస్ డబ్బులు అందాయన్నారు. ఇట్టి చెల్లింపులు రాష్ట్రములోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 91శాతం డబ్బులను రైతులకు సకాలంలో అందించి ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తున్నట్టు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 నుండి 15 కిలోల చొప్పున కటింగులు పెట్టి రైతులను నిలువునా దోచుకున్నారని చెప్పారు. గతంలో కొందరు మిల్లర్లు సిఎంఆర్ పెట్టకుండా ఎగవేసిన బకాయిలను సైతం రాష్ట్ర ప్రభుత్వం రాబట్టి ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన సన్న వడ్లను మిల్లర్లకు అప్పగించడం జరిగిందని, అయితే ప్రస్తుత సీజన్లో ఇట్టి వడ్లకు నూక శాతం ఎక్కువగా ఉంటుందని మిల్లర్లు ఆందోళన చెందుతున్నారని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రి గారిని కోరారు. అలాగే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సాగునీటి సమస్య లేకుండా చూడాలని మంత్రిని కోరారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాకతీయ కాలువకు ఎలాంటి మరమ్మతులు చేయలేదన్నారు. ప్రస్తుతం వరద కాలువ ద్వారా నీటి పంపిణీ చేసి రైతులను ఆదుకోవడమే కాకుండా రెండు టీఎంసీల నీటిని ఆదా చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయకుండా ఆర్థిక ఇబ్బందుల వల్ల వదిలివేసిన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు మరియు కలెక్టర్లు మరియు పలు శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ముందున్న పోత లింగన్న విగ్రహం ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు







**ఓదెల/ పెద్దపల్లి మే 29(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహం ముందున్న పోత లింగన్న విగ్రహాన్ని బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు ఉదయం వచ్చి చూసేసరికి విగ్రహం ధ్వంసం అయినా విషయాన్ని గ్రహించి స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ విగ్రహాలు విధ్వంసాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా విషయం తెలుసుకున్న బిజెపి మరియు హిందు వాహిని నాయకులు రోడ్డుపై బైఠాంచి ధర్నాకు దిగారు వెంటనే ఎస్ఐ ది కొండ రమేష్. సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై హారతిస్తూ ధర్నా చేస్తున్న నాయకులను పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా హిందూ వాహిని బిజెపి నాయకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై తరచుగా దాడులు జరుగుతున్నాయని వెంటనే దుండగులను పట్టుకొని శిక్షించాలని గతంలో కొమర గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహం మరియు ఒక సమాధి కట్ట పోచమ్మ తల్లిని ధ్వంసం చేసిన విషయం గుర్తు చేసుకుంటూ ఇంతవరకు దుండగులను పట్టుకొని శిక్షించలేదని అదేవిధంగా మళ్ళీ పోత్కపల్లి గ్రామంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చాలా ఇంకా దురదృష్టకరమని హిందూ దేవాలయాలపై దాడి చేస్తున్న అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం పలు విమర్శలకు తావిస్తుందని అన్నారు వెంటనే హిందూ దేవాలయాలపై దాడి చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

# సింగరేణి వైద్యులూ.. మీ సామర్థ్యం నిరూపించుకోండి

### చిన్నచిన్న వ్యాధులకు మన వద్దే వైద్యం చేయండి -సింగరేణి వైద్య విభాగానికి ఏటా 400 కోట్ల వ్యయం
### అన్ని ఏరియాల వైద్యాధికారుల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదు అని సింగరేణి వైద్య శాఖ పై ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు.

చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు.గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు.

కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్



రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి

## కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గారు ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... సుదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్పూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా వుండాలని భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.





# ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల...




**(బెల్లంపల్లి అక్షరం న్యూస్) (మే 29)**

బెల్లంపల్లి , రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ 2025-26 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు వర్సిటీ వీసి ప్రొఫెసర్ గోవర్ధన్ ప్రకటన విడుదల చేశారు.నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ లో అందు బాటులో ఉంచినట్లు తెలిపారు. ...బాసర క్యాంపస్‌లో 1500 సీట్లు.. ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ప్రవేశ షెడ్యూల్ తోపాటు ఇతర వివరాలను అందులో తెలిపారు. బాసర క్యాంపస్ లో 1500 సీట్లు, మహబూబ్ నగర్ కొత్త క్యాంపస్‌లో 180 సీట్ల భర్తీకి నోటి ఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 31 నుంచి జూన్ 21 వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. పదో తరగతి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్ లో కొత్త ఆర్జీ యూ కెటి ఐఐఐటీ క్యాంపస్ కు అను మతి లభించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అక్కడ క్లాసులు ప్రారంభం కానున్నాయి. కొత్త క్యాంపస్ లో మూడు కొత్తకోర్సులు అందుబాటు లోకి తీసుకురానున్నారు. సిఎస్ఈ, ఎఐ %డ% ఎమ్ఎల్, డేటా సైన్స్ కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆర్జీ యూ కెటి బాసర ఆధ్వర్యంలోనే మహబూబ్‌నగర్ క్యాంపస్ ప్రారంభం కానుంది.

# పరమార్శ



**ఓదెల/ పెద్దపల్లి మే29 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం జిలకుంట గ్రామ మాజీ సర్పంచ్ రౌతు శ్యామ్ రావు నిన్న తెల్లవారుజామున గుండెపోటుతో అకాల కారణంగా మృతి చెందాడు అలాగే పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామానికి చెందిన పిట్టల రాజయ్య ల కుటుంబాలను పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ మృతి చెందిన వారి ఫోటోలకు నివాళులర్పించి పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని తెలిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఓదెల మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల రవికుమార్ పిట్టలల్లే పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కందుల అశోక్ ఆది కొమురయ్య దొడ్ల బాపూరావు కనుకుంట్ల రాయమల్లు ప్రశాంత్ శశాంక్ సదయ్య తదితరులు పాల్గొని వారి కుటుంబాలను పరామర్శించినారు

# ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 29:**

అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలంలోని కంచనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్గాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. సకాలంలో ధాన్యం కొనుగోలును పూర్తి చేయడానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహిస్సిన్ ముఖ్తబ, ఐకేపి ఎపిఎం సారయ్య, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ గురుకుల సెక్రటరీ నీ వెంటనే విధుల నుండి తప్పించాలి -దండోరా డిమాండ్

**(బెల్లంపల్లి అక్షరం న్యూస్) మే 29**

.. ఎస్సీ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిని వెంటనే విధుల నుండి తప్పించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ బెల్లంపల్లి, తెలంగాణ గురుకుల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ఒక వీడియోలో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు శుభ్రపరిస్తే తప్పేంటి అని, సంబంధిత విద్యార్థుల రూములను వారే క్లిన్ చేసుకోవాలి .వారి బట్టలు వారే ఉత్కోవాలి .ఎవరొచ్చి చేస్తారు, వారేమైన అగ్రవర్ణకులం నుండి వచ్చారా అని విద్యార్థుల పట్ల అవమానకరంగా మాట్లాడిన గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ని తన విదుల నుండి రాష్ట్రప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని మాదిగహక్కుల దండోరా డిమాండ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్స్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం రోజు ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే తమరు గురుకుల పాఠశాలలకు సెక్రటరీ గా ఉన్నారు అన్న విషయాన్ని మర్చిపోవద్దు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగ స్థానాల్లో గౌరవ ప్రదంగా ఉండలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, కానీ కొంతమంది అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగా సంబంధిత పాఠశాలలకు అప్రదిష్టను ఆపాదించేలా చర్యలు చేపట్టడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.చదువు ద్వారానే ఒక సామాన్యుడు అసామాన్యుడు గా మారి సమాజంలో గౌరవంపొందుతాడని,అంబేద్కర్ ఆలోచనలతో లక్షలాది రూపాయలు వెచ్చించి గురుకుల పాఠశాలలు కట్టించి వేలాదిరూపాయల వేతనాలు ఇస్తూ సంబంధిత అధికారులను నియమిస్తేవిద్యార్థుల పట్ల అవమానకరంగా బాధించేలా మాట్లాడడం ఏ మేరకు సమంజసం అన్నారు.ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్సీ గురుకుల పాఠశాలలకు సొసైటి సెక్రటరీ గా ఎస్సీ వర్గానికి చెందిన వారినే సెక్రటరీగా నియమించాలని మాదిగహక్కుల దండోరా డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగారపు రమేష్,రాష్ట్ర సీనియర్ నాయకులు కుషణపల్లి నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి అకునూరి రాజ్ కుమార్,జిల్లా కార్యదర్శి ఇడిగిరాల ప్రసాద్,నియోజక వర్గ చెరికల ఇంచార్జి గోగర్ల శేఖర్,పట్టణఅధ్యక్షుడు ఎనగందుల శివాజీ,పట్టణ కార్యదర్శి బెజ్జల సంపత్,కోశాధికారి వేముల మల్లేష్,పట్టణ సీనియర్ నాయకులు తుంగపల్లి వెంకటేశ్,రాజు తదితరలు పాల్గొన్నారు.



# ఛలో ఖమ్మం...గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలను కోరుతూ.. కరపత్ర ఆవిష్కరించిన ..

## రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్.దశరథ్ నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ అధ్యక్షన కరపత్ర ఆవిష్కరణ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29/ తల్లాడ (అక్షరంన్యూస్)**


తేది: 08.06.2025 ఆదివారం రోజున, సమయం: ఉదయం గం.11:00 ని. లకు, వేదిక:- ఐఎం ఏ హాల్, పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా, ఖమ్మం.ది.29.05.2025న. తల్లాడ మండలం.మల్సూర్ తండా గ్రామంలో సంగం సమావేశంలో నంగారాభేరి %-% లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పిఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ దశరద్ నాయక్. వారు కరపత్రం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ...తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి.

గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి.ఎస్ టి ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి.ఎస్ టి ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జి.ఓ.ఎంఎస్.%చీశీ%.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.మైదాన ప్రాంతంలో ఎస్ టి (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ.టి.డి.ఏ. ఏర్పాటు చేయాలి.నూతనంగా ఏర్పాటైన ఎస్ టి తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి.ఎస్ టి ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి.ఎస్ టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి..ఎస్ టి లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరద్ నాయక్, తల్లాడ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, భూక్య.శీను నాయక్. ధర్మసోత్ శ్రీను నాయక్, బాయి తవు నాయక్, సక్రు నాయక్, లక్ష్మీకాంతి బాయి, రాణి బాయి, రోజా బాయి, సంతాలి బాయి, లక్ష్మీ బాయి, రేవతి బాయి, రోజా బాయి తదితరులు పాల్గొన్నారు.



# వజ్రాలు కొంటున్నారా.. ఈ విషయాల్లో జాగ్రత్త

వజ్రాలు మొదటి సారి కొనే వారికి మనసులో అనేక సందేహాలు ఉంటాయి. వాటి క్వాలిటీ, సర్టిఫికేషన్ వంటి విషయాలపై పలు ప్రశ్నలు వస్తాయి. అయితే, వీటి గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. వెచ్చించిన డబ్బుకు తగిన వజ్రం దక్కుతుందని భరోసా ఇస్తున్నారు. నిపుణులు చెప్పే దాని ప్రకారం, వజ్రాలు ధర ప్రధానంగా కట్, కలర్ (రంగు), క్లారిటీ, క్యారెట్‌పై ఆధారపడి ఉంటుంది. వజ్రాలు మిలమిలా మెరవాలంటే దాన్ని అత్యంత నైపుణ్యంతో కట్ చేయాల్సి ఉంటుంది. ఈ సానబెట్టడంలో ప్రామాణికత పాటించకపోతే వజ్రం డల్‌గా, మెరుపులు లేకుండా కనిపిస్తుంది. ధర కూడా తక్కువగానే ఉంటుంది. సాధారణంగా వజ్రంలో రంగులు తక్కువగా ఉంటే విలువ పెరుగుతుంది. వినడానికి కాస్త వింతగా ఉన్నా ఇది నిజం. ఇక వజ్రంలోపల ఉండే చిన్న చిన్న మలినాలు, మరకలు వజ్రం విలువను తగ్గిస్తాయి. వీటిని గుర్తించడం కూడా కొంచెం కష్టమే. నిపుణులు ప్రత్యేక పరికరాలతో వజ్రంలోని ఈ లోపాలను గుర్తించగలుగుతారు. ఇక వజ్రం బరువును క్యారెట్లలో కొలుస్తారు. అయితే, ఒకే క్యారెట్ వెయిట్ ఉన్న రెండు వజ్రాలు వాటిని సాన బెట్టిన తీరునుబట్టి భిన్నమైన సైజుల్లో కనిపిస్తాయి. ఇందులో ఆందోళన చెందాల్సిందేమీ లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. క్యారెట్ అంటే చాలా మంది వజ్రం సైజు మాత్రమే అని అనుకుంటూ ఉంటారని, కాని వజ్రాన్ని ఎలా సానబెట్టారన్న దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక సహజసిద్ధంగా లభించే వజ్రాలకు, ల్యాబ్‌లో తయారు చేసే వజ్రాలకు వేటి ప్రత్యేకత వాటికి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సహజ వజ్రాలు భూగర్భంలో అత్యధిక పీడనం, ఉష్ణోగ్రతల మధ్య ఏర్పడతాయి. ల్యాబ్‌లో సరిగ్గా ఇవే పరిస్థితులను సృష్టించి వజ్రాలను తయారు చేస్తారు. నేరుగా చూస్తే ఈ రెండింటి మధ్య ఎటువంటి తేడా కనిపించదు. సాధారణ వజ్రాలతో పోలిస్తే 60 నుంచి 90 శాతం తక్కువ ధరకే లభిస్తాయి. ప్రజల్లో పర్యావరణంపై పెరుగుతున్న అవగాహన, నైతికత అంశాలు కారణంగా అనేక మంది ప్రస్తుతం ల్యాబ్‌లో తయారు చేసిన వజ్రాల వైపు మొగ్గు



చూపుతున్నారు. ఇక నాణ్యతాపరంగా ల్యాబ్‌లో తయారు చేసిన వజ్రాల మధ్య తేడాలు దాదాపుగా ఉండవు. వజ్రాల నాణ్యతను సాధారణ వినియోగదారులు అంత సులువుగా అంచనా వేయలేరు. కాబట్టి పేరుపొందిన, విశ్వసనీయ జువెలర్స్ నుంచే వీటిని కొనుగోలు చేయాలని నిపుణులు చెబుతున్నారు. జెమలాజికల్ ల్యాబ్స్.. వజ్రాల నాణ్యతను ధ్రువీకరించే సర్టిఫికేట్లను జారీ చేస్తాయి. నిపుణులు ప్రత్యేక పరికరాలతో డైమండ్ నాణ్యతను ముదింపు వేసి ఈ ధ్రువపత్రాలను జారీ చేస్తారు. ఇవి ఉన్న వజ్రాలు కొంటే డబ్బు నష్టపోవడం అనేదే ఉండదు.







భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ ఫుల్ జోష్ ప్రదర్శించాయి. ఈ ఉదయం మార్కెట్ గ్యాప్ అప్ అయి, వారంభాన్ని భారీ లాభాలతో స్టార్ట్ చేస్తే, రోజంతా దాదాపు అదే ఊపుని కొనసాగించాయి భారత మార్కెట్లు.

దలాల్ స్ట్రీట్‌లో బుల్ ర్యాలీ తిరిగి కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత రెండు సెషన్‌ల నష్టాలను భర్తీ చేశాయి. ఐటీ మినహా రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా అన్ని రంగాల హెవీవెయిట్ స్టాక్ లలో భారీగా కొనుగోళ్లు జరగడంతో నిఫ్టీ 24,300 పైకి తిరిగి చేరుకుంది. ఇవాళ భారత దేశీయ సూచీలు వారాన్ని(సోమవారం) సానుకూలంగా ప్రారంభించాయి. మంచి గ్యాప్ అప్ తో మార్కెట్లు మొదలయ్యాయి. అదే ఊపుని తర్వాత కూడా కొనసాగించాయి. ఒక దశలో నిఫ్టీ ఇంట్రాడేలో 24,350ని దాటింది. మార్కెట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,005.84 పాయింట్లు లేదా 1.27 శాతం పెరిగి 80,218.37 వద్ద ఉంది. నిఫ్టీ 289.15 పాయింట్లు లేదా 1.20 శాతం పెరిగి 24,328.50 వద్ద ఉంది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరగగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జెఎస్‌డబ్ల్యు స్టీల్ నిఫ్టీలో అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యుఎల్ నష్టపోయాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య(ఇండియా – పాక్ వార్) రక్షణ సంబంధిత షేర్లను మదుపర్లు గణనీయంగా కొనుగోలు చేశారు. దీంతో మార్కెట్లో ఫుల్ జోష్ కనిపించింది. హెచ్ఎఎల్, బిఇఎల్ వరుసగా 5 శాతం, 3 శాతం పెరిగాయి. మెటల్, రియాల్టీ, చమురు %డ% గ్యాస్, ఫార్మా, పిఎస్‌యు బ్యాంక్ 1-3 శాతం పెరిగాయి. భారీ లాభాలతో దూసుకెళుతున్నాయి. ఓ వైపు టారిఫ్‌లకు సంబంధించిన అనిశ్చితి, మరోవైపు భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత, క్యూ4 ఫలితాల పరిస్థితులు ఉన్నా కూడా మార్కెట్ పైపైకి వెళ్తుండటం విశేషం. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు, %దీూజు% సెన్సెక్స్ 786.85 పాయింట్లు పెరిగి 79,914.38 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మాత్రం 192.25 పాయింట్లు ఎగబాకి 24,231.60 స్థాయిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 617 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 422 పాయింట్లు పుంజుకుంది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్,టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బాజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.

# నా కూతురు డబ్బులు అడుగుతుందనుకుని కాస్త భయపడ్డా.. బిల్ గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు



బిల్ గేట్స్.. అపరకుబేరుడు. ప్రస్తుతం మనం చూస్తున్న టెక్ ప్రపంచం సృష్టికర్తల్లో ఒకరు. వ్యాపారవేత్తగా ఉన్నత శిఖరాలకు చేరుకున్న బిల్ గేట్స్.. ఎన్నో అంకుర సంస్థలకు అండగా నిలుస్తున్నారు. కొత్త తరం వ్యాపారవేత్తలు ప్రోత్సహిస్తున్నారు. అయితే, బిల్‌గేట్స్ తన కన్నకూతురి స్టార్టప్ సంస్థకు నిధులు సమకూర్చలేదంటే మాత్రం ఆశ్చర్యం కలగకమానదు. అసలేం జరిగిందో చెబుతూ ఆయన తాజాగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కూతురి స్టార్టప్ సంస్థలో పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేకపోవడంతో తాను ఎంతో రిలాక్సయ్యానని కూడా ఆయన కామెంట్ చేశారు. తన కూతురు ఫీబీ ఓ స్టార్టప్ సంస్థను ప్రారంభించిందని తెలిసి తాను ఒకింత తత్తరపాటుకు లోనైనట్టు బిల్ గేట్స్ తెలిపారు. ఆమె తన రూమ్‌మేట్‌తో కలిసి ఈ-కామర్స్ రంగంలో ఏఐ సంస్థను ప్రారంభించినట్టు వివరించారు. "నన్ను ఫీబీ తన సంస్థలో పెట్టుబడి కోసం డబ్బులు అడుగుతుందని అనుకుని కాస్తంత కంగారు పడ్డా. ఆమె అడిగి ఉంటే నేను పెట్టుబడి పెట్టి ఉండేవాడినే. కానీ ఆ తరువాత పరిస్థితులు మరోరకంగా మారి ఉండేవి. పెట్టుబడి పెట్టిన తరువాత ఫీబీ సంస్థపై గట్టి పర్యవేక్షణ చేసుండేవాడిని. ఆమెకు అంత స్వేచ్ఛనిచ్చి ఉండేవాడిని కాదు. ఆమె నా కూతురు కాబట్టి అతి సున్నితంగా వ్యవహరించి ఉండేవాడినేమో. ఆ తరువాత నేను చేస్తోంది కరెక్టేనా అని చింతించి ఉండేవాణ్ణి.. అదృష్టవశాత్తూ ఇదంతా జరగలేదు" అని గేట్స్ చెప్పుకొచ్చారు. స్టార్టప్ సంస్థ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకోవాలని తన తల్లి మెలిండా గేట్స్ ప్రోత్సహించిందని ఫీబీ తెలిపింది. పడుతూ లేస్తూ జీవిత పాఠాలు నేర్చుకునేందుకు తనకు ఇదో అవకాశమని తల్లి భావించిందని వివరించారు. ఫీబీ తన స్టార్టప్ సంస్థ ద్వారా ఫియా అనే ఏఐ ఆధారిత బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్‌ను డిజైన్ చేశారు. దీంతో యూజర్లు దాదాపు 40 వేల రిటైలర్లలో ఉన్న ఫ్యాషన్ డీల్స్‌ను ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు. నచ్చిన ప్రాడక్ట్ కనిపించినప్పుడు యూజర్లు ఫియా చూపించే షుడ్ ఐ బై దిస్ అనే బటన్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. దీంతో, ఆ ఉత్పత్తికి సంబంధించిన ధర ఎక్కువగా ఉందా తక్కువగా ఉందా? ప్రత్యామ్నాయాలు ఏమిటీ అనే అంశాలను యూజర్ల ముందుంచుతుంది. అఫిలియేట్ లింక్స్ ద్వారా ఫియా ఆదాయం సమకూర్చుకునేందుకు ఫీబీ ప్రయత్నిస్తున్నారు.




# అతిగా వాకింగ్ చేస్తున్నారా? చిక్కుల్లో పడ్డట్టే..



పూర్తి ఆరోగ్యం కోసం వాకింగ్ ఒక్కటే సరిపోదని చెబుతున్నారు. అతిగా వాకింగ్ చేస్తే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నారు. మరి వాకింగ్ విషయంలో నిపుణులు చెబుతున్న సూచనలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. వాకింగ్ ప్రయోజనాల గురించి అందరికీ తెలిసిందే. అయితే, పూర్తి ఆరోగ్య ప్రయోజనాలు కలిగేందుకు వాకింగ్ ఒక్కటే సరిపోదని నిపుణులు చెబుతున్నారు. ఈ విషయం తెలియక అతిగా వాకింగ్ చేసే వారు చివరకు చిక్కుల్లో పడతారని కూడా హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వయసు మళ్లిన వారు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలట. 2023లో బ్రిటీష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం రోజూ 11 నిమిషాలు బ్రిస్క్ వాకింగ్ చేసే వారికి గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్ల ముప్పు గణనీయంగా తగ్గుతుంది. అయితే, వాకింగ్‌తో పాడు కండరాల బలం, ఫ్లెక్సిబులిటీ పెంచేందుకు ఇతర రకాల కసరత్తులు కూడా చేయాల్సి ఉంటుంది.

వాకింగ్ ఎంత మంచిదైనా దానికి కొన్ని పరిమితులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యువత, కొత్తగా కసరత్తులు మొదలెట్టేవారికి వాకింగ్‌తో కచ్చితంగా మెరుగైన ఫలితాలు వస్తాయి. రక్తప్రసరణ పెరిగి శారీరక, మానసిక ఆరోగ్యాలు ఇనుమడిస్తాయి. వాకింగ్‌తో ఊపిరితిత్తుల ఆరోగ్యం కూడా పెరుగుతుంది. అయితే, వయసు పెరిగే కొద్దీ కండరాల పుష్టి తగ్గుతుంది. ఎముకలు కూడా బోలుగా మారతాయి. వీటిని అడ్డుకునేందుకు స్ట్రెన్త్ ట్రెయినింగ్ ముఖ్యం. కానీ వాకింగ్‌తో ఈ రకమైన ప్రయోజనాలు అంతగా లభించవు. కాబట్టి, ఇతర రకాల కసరత్తులు కూడా తప్పనిసరిగా చేయాలి. చాలా మందికి ఈ విషయాలపై అవగాహన లేక ఎంతగా నడిస్తే అన్ని ప్రయోజనాలు కలుగుతాయని అనుకుంటూ ఉంటారు. కొందరు సరైన బూట్లు ధరించకుండానే వాకింగ్ చేస్తుంటారు. ఈ తీరు వృద్ధుల్లో మరిన్ని సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మోకాళ్లు, తుంటెపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. వెన్నెముక దిగువ భాగంలో నొప్పి మొదలవుతుందని అంటున్నారు. కాబట్టి, ఇబ్బంది మొదలవుతున్నట్టు అనుమానం రాగానే వాకింగ్ నుంచి విరామం తీసుకోవాలి. పూర్తిగా కోలుకున్నాకే మళ్లి నడక ప్రారంభించాలి. అవసరమైతే వైద్యులను కూడా సంప్రదించాలి. మంచి షూస్ లేకుండా అస్సలు వాకింగ్ చేయకూడదు. 40 ఏళ్లు దాటిన వారు వాకింగ్‌తో పాటు స్క్వాట్స్, లంజెస్, ప్లాంక్స్, బ్యాండ్స్‌తో చేసే ఎక్సర్‌సైజులు చేస్తే శరీరానికి తగినంత రెసిస్టెన్స్ ట్రెయినింగ్ లభించి కండరాలు, ఎముకలు బలోపేతం అవుతాయి.?.

# పండ్లను కలిపి తింటున్నారా.. మీరు హెల్త్ డేంజర్ జోన్ లో ఉన్నట్టే..

ఈ మధ్య మిక్స్‌డ్ ఫ్రూట్ ట్రెండ్ పెరిగిపోతోంది. ఒకే రకమైన పండు తినే కంటే వేర్వేరు పండ్లను ఒకేసారి కలిపి తింటే ఆరోగ్యానికి మంచిది కదా అనుకుంటున్నారు. కానీ, ఈ అభిప్రాయం తప్పు. నిజానికి రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉండే పండ్లను వేరే రకాలతో కలిపి తీసుకుంటే జీర్ణక్రియ దెబ్బతిని అల్సర్లు, గ్యాస్ ఇతర అనేక సమస్యలు తలెత్తే ప్రమాదముంది. పండ్లలో ఉండే ఖనిజాలు, విటమిన్లు శరీరానికి సక్రమంగా అంది ఆరోగ్యంగా ఉండాలంటే ఏఏ పండ్లను వేటితో కలిపి తినకూడదో తెలుసుకోండి.

ఆరోగ్యంగా ఉండడానికి పండ్లు తినడం చాలా ముఖ్యం. ఇవి శరీరానికి అవసరమయ్యే అన్ని రకాల పోషకాలను అందించి ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కొన్ని పండ్లలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీవక్రియను నిర్వహించడానికి సహాయపడతాయి. కొన్నింటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. కానీ, చాలామంది అవగాహన లేక మిక్స్‌డ్ ఫ్రూట్స్ పేరుతో రకరకాల పండ్లను ఒకేసారి తినేస్తున్నారు. దీని వల్ల ఎన్ని అనర్థాలు కలుగుతాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు.

1) పుచ్చకాయ.. పుచ్చకాయను ఎప్పుడూ వేరే పండ్లతో కలిపి తినకూడదు. ఎందుకంటే ఈ పండ్లు ఇతర పండ్ల కంటే వేగంగా జీర్ణమవుతాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఇతర పండ్లతో కలిపినప్పుడు అవి సరిగా జీర్ణం కావు. కడుపులో అసౌకర్యం ఏర్పడి ఉబ్బరం, అజీర్ణ సమస్యలు రావచ్చు. పుచ్చకాయలాగే చెర్రీస్, మామిడి పండ్లను కూడా ఏ ఇతర పండ్లతో మిక్స్ చేసి తీసుకోకూడదు.

2) తీపి పండ్లతో సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, స్ట్రాబెర్రీ, ఆపిల్, దానిమ్మ, పీచెస్ వంటి పండ్లలో సి విటమిన్ అధికంగా ఉంటుంది. అందుకే సిట్రస్ పండ్లు అంటారు. వీటి తర్వాత అరటిపండ్లు, ఎండుద్రాక్షల్లోనే అధికంగా సి విటమిన్ ఉంటుంది. అయితే తియ్యగా ఉండే పండ్లతో పుల్లటి పండ్లను ఎప్పుడూ తినకూడదు. ఇది అతి చెత్త పండ్ల కలయిక. దీనివల్ల జీర్ణ సమస్యలు, అసిడోసిస్, తలనొప్పి వస్తాయి.

3) బొప్పాయి, నిమ్మకాయ/.బొప్పాయి, నిమ్మకాయ కాంబినేషన్ అత్యంత చెత్త పండ్ల కలయికలలో ఒకటి. ఈ రెండు ఆహారాలను కలిపి తీసుకుంటే రక్తహీనత లేదా హిమోగ్లోబిన్ అసమతుల్యత



ఏర్పడుతుంది. అందువల్ల, ఈ రెండు పండ్లను వీలైనంత వరకు కలిపి తినడం మానుకోండి

4) పండ్లు, కూరగాయలు.. పండ్లు, కూరగాయలు పూర్తిగా ఒకదానికొకటి భిన్నమైన ఆహారాలు. పండ్లలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది కూరగాయల జీర్ణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. అందువల్ల, నారింజ పండ్లను క్యారెట్లతో కలపకూడదు. అది కడుపు నొప్పికి కారణమవుతుంది.

## బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా..



బ్రౌన్ రైస్, వైట్ రైస్ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆహారంలో బియ్యం ఒక ముఖ్యమైన భాగం. బియ్యంలో పలు రకాలు ఉంటాయి అని అందరికి తెలిసిందే. అందులో వైట్ రైస్, బ్రౌన్ రైస్ కూడా ఉంటాయి. ఈ రెండు కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

బ్రౌన్ రైస్ – వైట్ రైస్ మధ్య తేడా.. బ్రౌన్ రైస్ ఒక తృణధాన్యం. ఇది మూడు భాగాలుగా ఉంటుంది. బయటి పొర అయిన ఊకలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. మధ్య భాగంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు లోపలి భాగంలో కనిపిస్తాయి. అయితే, తెల్ల బియ్యంలో స్టార్చ్ మాత్రమే మిగిలి ఉంటుంది. తెల్ల బియ్యం త్వరగా ఉడుకుతుంది కానీ బ్రౌన్ రైస్ కంటే తక్కువ పోషకాలను కలిగి ఉంటుంది.

పోషకాలు.. తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఎక్కువ ఫైబర్, విటమిన్లు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం లభిస్తుంది, ఇది కండరాలు బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ కంటే వైట్ రైస్‌లో తక్కువ పోషకాలు ఉంటాయి.

## ఉద్యమ నేతకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..

- తెలంగాణ సాధన తొలి తరం ఉద్యమ నేత ఆశీర్వాదం ..సండ్ర



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 /తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర తొలి తరం ఉద్యమ నేత తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన మోదుగు ఆశీర్వాధం ఈ రోజు మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. చరవాణి ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పినపాక గ్రామంలో ఆశీర్వాథం భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జి వి ఆర్, జోనల్ ఛైర్మెన్ బద్దం కోటిరెడ్డి, పినపాక బి ఆర్ ఎస్ నాయకులు వజ్రాల రామిరెడ్డి, కంపాటి జమలయ్య, తెల్లూరు రఘు, కోడూరి వీరకృష్ణ, కొమ్మినేని శ్రీనివాసరావు, నన్ను తిరుమలరావు, జొన్నలగడ్డ కిరణ్, నిర్వేలి నరసింహ రావు, యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, శశి కుమార్, సంగసాని శ్రీను, పమ్మి కృష్ణారావు, వెంకటేష్, గ్రామంలోని ముఖ్య నాయకులు యువత పాల్గొన్నారు.

## నీలాద్రి ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ చిన్నబాయి కు శుభాకాంక్షలు తెలిపిన సండ్ర వెంకటవీరయ్య..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 /తల్లాడ (అక్షరంన్యూస్)

నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ పెరిక నాగేశ్వరావు (చిన్నబాయి) తల్లాడ పట్టణంలో ఇటీవల నూతన గృహ ప్రవేశం, కూల్ డ్రింక్ గౌడన్ ప్రారంభించారు . చిన్నాబాయి ఆహ్వాన మేరకు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య గురువారం తల్లాడ పట్టణంలో వారి నూతన గృహానికి మరియు కూల్ డ్రింక్ గౌడన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నబాయి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జి వి ఆర్, తల్లాడ జోనల్ ఛైర్మెన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, తల్లాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, వైస్ ప్రెసిడెంట్ వెంకటి, గుండ్ల నాగయ్య, తెల్లూరి రఘు ముఖ్య నాయకులు యువత పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ ఐ కొండా విజయ్



మద్నూర్ / మే 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రంలోని సోమలింగాల గుట్ట వద్ద క్రికెట్ టోర్నమెంట్ ఎస్. ఐ. కొండా విజయ్ ప్రారంభించడం జరిగింది. గ్రామ యువత, వ్యాపారస్థులు కలిసి క్రీడా ప్రోగ్రాం ప్రోత్సాహం తో టోర్నమెంట్ పెట్టుకోవడం జరిగింది. ఎస్. ఐ. క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేస్కుంటూ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఎస్. ఐ. కొండా విజయ్ మాట్లాడతో క్రీడా కారులను ఉత్సాహ పరుస్తూ గెలుపు లక్ష్యం తో ఉండాలని కోరారు. చదువు, వ్యాపారం తో పాటు క్రీడలు ఆడటం మూలంగా మనిషి యొక్క మానసిక పరిస్థితి దూరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ రంగాలలో అయినా మనోధైర్యం, దృఢ సంకల్పం, గెలుస్తాము అనే ఆలోచన ధ్రోనితో ఉండాలని కోరారు. టోర్నమెంట్ నిర్వకులు ఎస్. ఐ. కొండా విజయ్, స్థానిక రాజకీయ నేతలకు శాలువాలతో సన్మానం చేసి వారికి గౌరవ వందనాలు అందించడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబానికి మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు, రమేష్ వాటనల్ వార్, ఎస్. ఐ. విజయ్ కొండా, పాకల్ వార్ రమేష్, కొండా గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నున్నా వసంతరావు కి ఘన నివాళులు అర్పించిన.. టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 29( అక్షరంన్యూస్)

దమ్మపేట: శ్రీరామాపురం గ్రామంలో ఇటీవల మరణించిన నున్నా వసంతరావు దశదిన కర్మలో పాల్గొని, ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు గారు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## మామిళ్ళపల్లి కృష్ణయ్య కి ఘన నివాళులు అర్పించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కిష్టారం గ్రామం లో ఇటీవల మరణించిన ప్రముఖ కాంట్రాక్టర్, కిష్టారం పి.ఏ.సిఎస్ అధ్యక్షులు మామిళ్ళపల్లి కృష్ణయ్య దశదిన కర్మలో పాల్గొని, ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు , డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## కొప్పుల వారి ఇంట అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

వేంసూరు: మండలంలోని కల్లూరుగూడెం గ్రామానికి చెందిన నిరంజన్ రెడ్డి, రమ్య దంపతుల కుమారుని అన్నప్రాసన విసన్నపేట మండలం, పుట్రెల శ్రీ మారెమ్మతల్లి సన్నిధినందు జరగగా ఈ వేడుకలో పాల్గొని చిన్నారిని టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# పలు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కె.సాబీర్ పాషా..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మే 29/ సుజాతనగర్ / అక్షరం న్యూస్ -

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, నాయకులగూడెం గ్రామపంచాయతీ వాస్తవ్యులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి, బత్తుల త్రివేణి దశదిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీ, మర్రి తండా గ్రామ వాస్తవ్యులు, సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ మామయ్య భూక్య భీమా చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాలు ఢీకొని నాయకులు గూడెం వాసి మృతి..



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ మే 29/అక్షరం న్యూస్

సుజాతనగర్ మండలం నాయకులు గూడెం గ్రామానికి చెందిన దండు శీను(48) మరియు జూలూరుపాడుకు చెందినపూనం బాలకృష్ణ బుధవారం రాత్రి 7 గంటలకు రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మండలంలోని నాయకుల గూడెం గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్ ద్విచక్రవాహనంపై సుజాతనగర్ వైపు వెళ్తున్నారు. జూలూరుపాడుకు చెందిన పూనెం బాల కృష్ణ కొత్తగూడెం నుంచి జూలూరుపాడు వైపు వస్తున్నారు. వీరిద్దరూ నాయకులగూడెం అయ్యప్ప గుడి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. శ్రీనివాస్ తలకు బలమైన గాయాలుకావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలా నికి వెళ్లి మృతదేహాన్ని కొత్తగూడెంలోని సర్వజన ఆసుపత్రి శవాగారానికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తులు వీరయ్య సతీమణి బత్తుల త్రివేణి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వనమా రాఘవేంద్రరావు



భద్రాద్రి కొత్తగూడెం / సుజాత నగర్ మే 29/అక్షరం న్యూస్ -

మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి బత్తుల త్రివేణి దశ దిశ కర్మల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు. ఆయన వెంట బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు బత్తుల మధుచంద్, మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె అన్వర్ పాషా, సుజాతర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి బాల రెడ్డి చింతలపూడి కృష్ణ సుజాతర్ మండల కార్యదర్శి పెద్ద మల్ల నరేందర్ ఆరిఫ్ ఖాన్ కరాటే శ్రీనివాస్ యాదవ్ అచ్చా నరేందర్ బొందుగుల శ్రీధర్ కంచర్ల రామారావు ఎస్.కె ఇర్ఫాన్ భూక్య బాలకృష్ణ మహేష్ కట్టా నరేష్ గాజుల సీతారామయ్య నాగేశ్వరరావు నరసింహారావు కృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.

# బత్తుల త్రివేణి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న టీజేఎంయు నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మే 29 /అక్షరం న్యూస్ -

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం నాయకులగూడెం గ్రామస్తుడు బి ఆర్ ఎస్ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి బత్తుల త్రివేణి దశదిన కార్యక్రమంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ త్రివేణి మరణం విచారకరం ఆ కుటుంబంలో ఆమె ఎప్పటికీ నిలిచి ఉంటారు అని బత్తుల వీరయ్య కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టీజేఎంయు మరియు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారికి మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ మరియు సిపిఐ నాయకుడు కోమరికృష్ణ కత్తి బాలకృష్ణ లాయరశ్రీనివాస్ సుధీర్ డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల పట్ల గురుకుల సెక్రెటరీ వైఖరీ దుర్మార్గం..

- అనుచిత వ్యాఖ్యలు చేసిన గురుకుల సెక్రెటరీని పదవినుండి తొలగించాలి...
- పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్
- గురుకుల సెక్రెటరీ దిష్టిబొమ్మ దగ్ధంచేసిన పిడిఎస్యు...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

పేద, దళిత విద్యార్థులపై వివక్ష చూపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సాంఘీక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణీ ని వెంటనే గురుకుల సెక్రెటరీ పదవినుండి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర సెక్రటరీ అలుగు వర్షిణి గురుకుల విద్యార్థులుపై అనుచిత వాక్యాలను నిరసిస్తూ పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అలుగు వర్షిణి దిష్టి బొమ్మను గురువారం మున్సిపాలిటీ సెంటర్ నందు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ పేదవిద్యార్థులను బాత్రూంలు క్లీన్ చేసుకోవాలని, వంట చేసుకోవాలని, ఊడ్చుకొని తూడ్చుకోవాలని ఒక ఐఏఎస్ అధికారి గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యలను పిడిఎస్యు కమిటీ త్రివరంగా ఖండించింది. ఎవరైనా పిల్లల పక్షాన తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలకు షోకాజ్ నోటీస్లు ఇస్తారా.,? 40 సంవత్సరాల సోషల్ వెల్ఫేర్ గురుకుల చరిత్రలో ఇంతటి మానవత్వం లేని సెక్రటరీని ఎక్కడ కూడా చూడలేదని దుయ్యబట్టారు. దళిత విద్యార్థులకు గతంలో కంటే మెరుగైన విద్యను అందించాలని ఐఏఎస్ అధికారిగా గురుకుల సెక్రటరీని నియమిస్తే ఇంత వివక్షత చూపుతారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కస్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, దళిత విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే మయనీయులైన మేధావులు అలోచనచేసి గురుకులాలను ఏర్పాటుచేశారని కొనియాడారు. గురుకులాల్లో ప్రైవేట్, కార్పోరేట్ కు ధీటుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలను భ్రష్టుపట్టించే విధంగా వివాస్పద నిర్ణయాలు తీసుకోవడం, వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయన్నారు. అందులో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర వ్యాప్తంగా 12 గురుకుల ఇంటర్ కళాశాలలను తొలగించి సుమారు వెయ్యిమంది విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. గురుకులాల్లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న ల్యాబ్ అటెండర్స్ కు ఏప్రిల్, మే నెలల జీతాలు ఇవ్వలేదు, ఎలక్ట్రీషన్లకు జీతాలు ఇవ్వకుండానే నిర్ధాక్ష్యణ్యంగా తొలగించారు. తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న ఏసిటీలకు ఏప్రిల్ జీతాలు ఇవ్వకుండా తొలగించారు. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్ వర్కర్స్ను బిల్లులు ఇవ్వకుండానే తొలగించారు. తాత్కాలిక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెల జీతాలు ఇవ్వలేదు. గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్లకు(స్వీపింగ్, చికెన్, మటన్, కూరగాయలు, పండ్లు, క్యాటరింగ్, కిరాణం) బిల్లులు ఇవ్వలేదు. గురుకుల విద్యార్థినులకు గత 3 నెలలుగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా మహిళల పాఠశాలలు, ఎక్కడా లేని విధంగా కళాశాలలో పురుష సిబ్బంది ఉండొద్దని ఆడర్స్ జారీచేయడం కూడా వివాదస్పద నిర్ణయాలే అని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బిక్కనూరు పాఠశాలలో ఎలక్ట్రీషన్ ను తొలగించడం వలన కరెంట్ పని తెలియని అటెంటర్ విద్యుత్షాఖ్ కు గురై మరణించడం జరిగిందన్నారు. దీనికి గురుకుల సెక్రెటరీ బాధ్యత వహించాలన్నారు. గురుకుల సెక్రెటరీ తీసుకున్న వివాదస్పద నిర్ణయాలే వీటన్నిటికి కారణమని గురుకుల పేరెంట్స్ కమిటీలు, గురుకుల యూనియన్లు కూడా ఆరోపిస్తున్నాయని వివరించారు. వెంటనే గురుకుల సెక్రెటరీ ని తొలగించి గతంలో మాదిరిగానే గురుకుల విద్యాలయాలను కొనసాగించాలని, తొలగించిన నిరుద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు యశ్వంత్, సందీప్, ప్రాణవ్, ప్రసాద్, పేరాల వెంకటేష్, జీవన్, మాజీ రాష్ట్ర నాయకులు మురళి, జిల్లా నాయకులు తిమ్మిడి రఘు, నసీర్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై...

- ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ
- సీఎం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 29 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ మాత్రమే ఇస్తుందని తెలిపారు. లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరుపేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు నూనె రాజేశం ముదిరాజ్ ఉద్యమకారిని నూనె మల్లేశ్వరికిలకు ఘనంగా సన్మానం



ఓదెల/ పెద్దపల్లి మే29

(అక్షరం న్యూస్) జిల్లా కేంద్రంలో నందన గార్డెన్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో పెద్దపెల్లి జిల్లా ఉద్యమకారులకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ మరియు తెలంగాణ మలిదశ తెలంగాణ ఉద్యమకారిని రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరికి శాలువా ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమము ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు ఉద్యమ కారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ ముఖ్య ఆహ్వానితులు మాజీ జెడ్పిటిసి అభ్యర్థులు గోపగాని సారయ్య గౌడ్ నల్ల మనోహర్ రెడ్డిలా చేతుల మీదుగా నూనె రాజేశం ముదిరాజ్ కు రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరికి ఘనంగా సన్మానించారు అలాగే 300 మంది తెలంగాణ ఉద్యమకారులకు శాల్వ ప్రశంస పత్రంతోసత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి జిల్లా అధ్యక్షురాలు దొబ్బెడ చంద్రకళ కొండ స్వామి పాటల సురేందర్ రెడ్డి దామసదయ్య కందుల సదాశివ్ బింగి రాజు మంథని విజయకుమార్ గోగుల రాజు



రెడ్డి మంద భాస్కర్ బి శంకర్ ఆర్టికేటి అనంతరెడ్డి వేల్పుల గట్టయ్య కే శ్రీనివాస్ కవులు కళాకారులు మీడియా మిత్రులు తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు

# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

**ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**




అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

**నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్**




మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు

**వైరల్ ఫొటోపై ప్రీతి జింటా ఆగ్రహం**

వైభవ్ సూర్య వంశీ.. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ 14 ఏళ్ల యంగ్ క్రికెటర్ పేరు బాగా వినిపిస్తోంది. ఈ ప్లేయర్ దూకుడు చూస్తుంటే త్వరలోనే భారత జట్టులోకి రావచ్చునని అభిప్రాయాలు వినిపిస్తున్నా యి. అయితే ఇంతలోనే వైభవ్ గురించి ఒక తప్పుడు వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇదే విషయంలో బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతి జింటా పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత, వైభవ్ సూర్యవంశీ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ ఫొటోల్లో వైభవ్‌ను ప్రీతి జింటా హగ్ చేసుకున్నట్లు చూపించారు. దీంతో కొందరు నెటిజన్లు ప్రీతి జింటాపై విమర్శల వర్షం కురిపించారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ చేశారు. అంతేకాకుండా 14 ఏళ్ల ఆటగాడికి అలా హగ్ ఇవ్వడం ఏంటని కొన్ని వెబ్ సైట్లు కూడా నెగెటివ్ కథనాలు ప్రచరించాయి. తాజాగా ఇదే విషయంపై ప్రీతి జింటా స్పందించారు.

# నాలుగోసారి ఫైనల్లో ఆర్సీబీ

**కప్ నమదే..!**






ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి ఆ జట్టు ఫేవరెట్. స్వదేశీ స్టార్లు, విదేశీ హిట్టర్లు.. ఇలా జట్టునిండా మ్యాచ్ విన్నర్లే. మూడుసార్లు ఫైనల్ చేరినా.. 17 ఏళ్లుగా ఆ జట్టుకు ట్రోఫీ మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షనే. 'ఈ సాలా కప్ నమదే' స్లోగన్‌తో ప్రతి ఎడిషన్‌లో ఆడే ఆ టీమ్ కల.. అందరి అభిమానులు కల సాకారమయ్యే రోజు రాబోతోంది. 18వ ఎడిషన్‌లో అంచనాలకు మించి రాణించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్లో అడుగు పెట్టింది. గురువారం జరిగిన క్వాలిఫయర్ 1లో టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్‌ను చిత్తుగా ఓడించి టైటిల్ పోరుకు దూసుకెళ్లింది. తమ ఫేవరెట్ టీమ్ ఈసారి కప్ కొట్టడం పక్కా అని సంబురాల్లో మునిగిపోతున్నారు ఆర్సీబీ ఫ్యాన్స్.

ఐపీఎల్ చరిత్రలో ఆర్సీబీ ఒక విఫలమైన జట్టు. అందరూ ప్రతిభావంతులే ఉన్నా సరే ఎందుకనో బెంగళూరును దురదృష్టం వెంటాడుతూ వచ్చేది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు మూడు సార్లు (2009, 2011, 2016) ఫైనల్లోనూ పరాజయమే పలకరించింది. రన్నరప్ అనే పేరుతోనే సరిపెట్టుకుంది. టీమిండియాను టెస్టుల్లో నంబర్ 1గా నిలిపిని విరాట్ కోహ్లీ (%ఎఱఅఱీష్ ఖశీష్ట్రశ్రీఱ%).. కెప్టెన్‌గా ఉన్నా సరే బెంగళూరు ట్రోఫీ కరువు తీర్చలేకపోయాడు. 17వ సీజన్‌కు ముందే సారథిగా వైదొలిగిన విరాట్.. బ్యాటర్‌గా జట్టుకు మరింత ఉపయోగపడాలనుకున్నాడు. అనుకున్నట్టే 18వ సీజన్‌లో ఆర్సీబీ విజయాల్లో 8 అర్ధ శతకాలు, 602 రన్స్ కీలక పాత్ర పోషించాడీ రన్ మెషీన్. గత 17 ఏళ్లుగా ఆర్సీబీ బ్యాటింగ్ భారాన్ని మోస్తున్న కోహ్లీ .. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(387 రన్స్)తో కలిసి మెరుపు ఆరంభాలు ఇస్తూ ఛేజ్ మాస్టర్‌గా తన ముద్ర వేశాడు కింగ్ కోహ్లీ. ఇక బౌలింగ్ యూనిట్‌లో పేసర్లు హేజిల్‌వుడ్ (18 వికెట్లు), భువనేశ్వర్(15 వికెట్లు) పవర్ ప్లే, డెత్ ఓవర్లలో నిప్పులు చెరగగా .. యువ స్పిన్నర్ సుయాశ్ శర్మ అద్భుతంగా రాణించాడు. మొత్తంగా.. గత సీజన్‌లో మాదిరిగా ఒకరిద్దరిపై ఆధారపడకుండా సమిష్టి ప్రదర్శనతో అదరగొట్టిన ఆర్సీబీ.. క్వాలిఫయర్ 1లోనూ అదే ఫార్ములాను అనుసరించింది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన పంజాబ్‌ను 101కే కట్టడి చేసి సగం మ్యాచ్ గెలిచేసిన బెంగళూరు.. సాల్ట్ అజేయ అర్ధ శతకంతో 10 ఓవర్లలోనే జయభేరి మోగించింది.

దాంతో, ఈసారి ఎలాగైనా తమ జట్టు కప్‌ను ఒడిసిపట్టడం ఖాయమని ఆర్సీబీ అభిమానులు కొండంత ఆశతో ఉన్నారు. ఒకవేళ ఈ అవకాశం చేజారితే మళ్లీ.. కొన్ని సీజన్లు నిరీక్షించాల్సి వస్తుందని వాళ్ల ఆందోళన. ఎందుకంటే.. ఇప్పటికే టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన విరాట్ ఐపీఎల్‌కు త్వరలోనే వీడ్కోలు పలకవచ్చు. సో.. ఆరంభ సీజన్ నుంచి బెంగళూరుకే ఆడుతున్న ఈ లెజెండరీ ఆటగాడి కల నెరవేరాలని మనసారా కోరుకుంటున్నారు ఫ్యాన్స్.

# ధోనీ సరైన మూడ్‌లో లేకపోతే మాట్లాడడానికి ఆలోచిస్తా

**ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు**



చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది. పేలవ ప్రదర్శనతో ఆ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. లీగ్ మధ్యలో లెజెండరీ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ జట్టు పగ్గాలు చేపట్టినా, చెన్నై ఆటతీరు మారలేదు. ఈ క్రమంలో ధోనీ నాయకత్వంపై ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్‌గా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన జడ్డూ, ధోనీని తొలిసారి కలిసిన సందర్భం, అతడి కెప్టెన్సీ గురించి కొన్ని విషయాలు షేర్ చేసుకున్నాడు.'ధోనీని నేను 2005లో తొలిసారి చెన్నైలో కలిశాను. అప్పుడు ఛాలెంజర్స్ ట్రోఫీ జరుగుతుంది. అప్పుడు నేను ఫ్లైట్‌లో ముంబయి నుంచి వస్తున్నాను. అదే విమానంలో ధోనీ కూడా ఉన్నాడు. అయితే నాది ఎకానమీ క్లాస్, తనది బిజినెస్ క్లాస్. అయితే ధోనీ ఈ విమానంలో ఉన్నాడంటూ అక్కడ అందరూ మాట్లాడుకున్నారు. కానీ నేను అతడిని కలవడానికి సంకోచించాను. ఇప్పటికీ ధోనీ సరైన మూడ్‌లో లేకపోతే నేను తనతో మాట్లాడడానికి ఆలోచిస్తాను. అతడు ఏమీ అనడు. కానీ, తాను మాట్లాడే మూడ్‌లో లేడని ధోనీ ముఖం చూస్తే తెలిసిపోతుంది' అని జడేజా చెప్పుకొచ్చాడు. అలాగే ధోనీని తొలిసారి కలిసినప్పుడు ఏం జరిగిందో కూడా జడేజా వివరంగా చెప్పాడు. అప్పుడు ధోనీ ఫోన్ పోయిందట. అలా జరగడం వల్ల ధోనీ నుంచి తాను తప్పించుకున్నానని అన్నాడు. 'విమానంలో ధోనీని చూసినప్పుడు, నేను చిన్నవాడిని. అప్పుడు అతడు పొడవైన జుట్టుతో ఉన్నాడు. ఇక ఎయిర్‌పోర్ట్‌లో దిగాక, మేమంతా ధోనీతో కలిసి హొటల్‌కు వెళ్లాలని మా మేనేజర్ చెప్పాడు. అంతే నాకు కాస్త బెరుకుగా అనిపించింది. నేను ధోనీతో ఎలా వెళ్లాలి అనుకున్నా. ఎంతైనా అతడు ధోనీ అని చాలా ఆలోచించా"కానీ, అదృష్టవశాత్తూ అప్పుడే ధోనీ తన ఫోన్‌ను పారేసుకున్నాడు. దాని కోసం అతడు అక్కడే వెయిట్ చేస్తున్నాడు. అతడిని తప్పించుకొని అక్కడి నుంచి వెళ్లిపోవడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని అనుకున్నా. మరి ఆ సమయంలో నేను ధోనీతో ఏం మాట్లాడాలి? అని ఆలోచించేవాణ్ని' అని జడేజా తొలిసారి ధోనీని కలిసిన సందర్భంగా గురించి చెప్పాడు.నీ తన పర్సనల్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. అతడు పర్సనల్ రికార్డ్స్ కోసం కాదు, జట్టు కోసమే ఆడుతాడు. 'ధోనీ పర్సనర్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. తను సెంచరీ, హాఫ్ సెంచరీల గురించి అస్సలు ఆలోచించడు. ఎల్లప్పుడూ జట్టులోని 10 మంది గురించే ఆలోచిస్తాడు' అని జడ్డూ పేర్కొన్నాడు. కాగా, ధోనీ– జడేజా అటు టీమ్‌ఇండియా, ఇటు ఐపీఎల్?లో చాలా ఏళ్లపాటు కలిసి ఆడారు. ధోనీ కెప్టెన్సీలో జడేజా టీమ్‌ఇండియాతో పాటు, చెన్నై జట్టు డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకున్నాడు. ధోనీ కెప్టెన్సీలో చెన్నై ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. కానీ, ఈసారి పేలవ ప్రదర్శన వల్ల లీగ్ దశలోనే నిష్క్రమించింది.

# విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు

**మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్**



టీమ్‌ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్?కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్?తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్?తో? జరిగిన సంభాషణను రివీల్ చేశాడు.టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లీతో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్?కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు.'నేను విరాట్?ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్?కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు.అలాగే టీమ్‌ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్?కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్? కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు. అయితే కొందరికి నేనిచ్చే సలహా ఏంటంటే, పర్యటన ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రాకూడదు. ఒకవేళ మ్యాచుల్లో ఓడినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. కానీ గిల్, పంత్ బృందం అద్భుతంగా ఆడుతుందని అనుకుంటున్నా' అని భజ్జీ వ్యాఖ్యానించాడు.

# శ్రేయస్ కు తీవ్ర అన్యాయం

**మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్**



ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కొంతమంది ప్లేయర్లను ఎంపిక చేయకపోవడం, సర్ప్రైజింగ్ గా మరికొంతమందిని ఎంపిక చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఆటగాళ్లను ఇంత ముఖ్యమైన పర్యటనకు ఏ బేస్ పై ఎంపిక చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అటు దేశవాళీల్లోనూ, ఇటు వన్డేల్లో, ఐపీఎల్లో చక్కగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్ ను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యకతం చేశాడు. అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ బాగా ఆడుతున్నాడని, అలాంటి ఆటగాడిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఇక ఏ గణాంకాలు తీసుకుని శ్రేయస్ ను పక్కన పెట్టారని అడుగుతున్నాడు. అదే సమయంలో జట్టులోకి నూతనంగా ఎంపికైన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ పై చర్చను లెవనెత్తాడు. నిజానికి సుదర్శన్ చాలా మంచి ఆటగాడని, ఐపీఎల్లో సత్తా చాటి ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడని కైఫ్ గుర్తు చేశాడు. కేవలం ఐపీఎల్ ప్రదర్శననే ఇంగ్లాండ్ టూరుకు గీటురాయిగా తీసుకోవద్దని, అతని రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను కూడా చూడాలని హితవు పలికాడు. ఒకవేళ ఐపీఎల్ ప్రదర్శనే గీటురాయి అనుకుంటే శ్రేయస్ కూడా బాగా రాణించాడని, అటు పంజాబ్ కెప్టెన్ గా వ్యవహరించి, 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్ కు తీసుకొచ్చిన విషయాన్ని స్పష్టం చేశాడు. అసలు సెలెక్టర్లు ఏ బేసిస్ పై ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు ద్వంద్వ వైఖరితో నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టాడు.ఇక 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవడంపై పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయస్ అనందం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తనకు కావాల్సినంత ఫ్రీడమ్ ఇవ్వడంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నాడు. నిర్ణయాలను సొంతంగా తీసుకునే స్వేచ్ఛను ఇచ్చాడని, దీంతో తను చాలా ఫ్రీగా పని చేశానని పేర్కొన్నాడు. మరోవైపు ఈ సీజన్ లో అదరగొట్టిన పంజాబ్.. 9 విజయాలతో ఓవరాల్ గా 19 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ లో నిలిచింది. దీంతో క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. గురువారం జరిగే క్వాలిఫయర్ 1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ చేరగా.. మరో జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ లో భాగంగా ఈనెల 30న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా, గెలిచిన జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ప్లే ఆఫ్స్ కు చేరిన నాలుగు జట్లలో ముంబై ఇండియన్స్ ఐదుసార్ల చాంపియన్ గా నిలవగా, గుజరాత్ టైటాన్స్ ఒక్కసారి టైటిల్ కొట్టింది. మూడుసార్లు ఆర్సీబీ, ఒక్కసారి పంజాబ్ కింగ్స్ రన్నరప్ తోనే సరిపెట్టు కున్నాయి.

## హోంబలే ఫిలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

**అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**



కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## రామాయణం యాక్షన్ సీన్స్

**హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్**




భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.

# గద్దర్ అవార్డుల ప్రకటన





ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
ఉత్తమ నటిగా నివేదా థామస్
ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
అవార్డుల వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్

హైదరాబాద్,మే29(ఆర్ఎన్ఎ): గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు.

ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఉత్తమ చిత్రం - కల్కి
ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్)
ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు
ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గాయకుడు - సిద్ధ్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో)
ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ)
స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్)
బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు)
2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్
నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

# గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు

### అవార్డులు దక్కినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞత లు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్టలు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి






2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ- కుర్రాళ్లు'కు గాను యధువంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ- కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొంది.

## ఎస్ఆర్‌హెచ్ నుంచి 5గురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (%బా=ఎ%) జట్టు నిరాశాజనకమైన ప్రదర్శన తర్వాత, 2026 మెగా వేలానికి ముందు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలు, గత సీజన్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా అతను ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా, %బా=ఎ% అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను %బా=ఎ% రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. 2025లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. అతను త్వరగా గాయపడటం, అతని పేలవమైన ఫామ్ జట్టుకు భారంగా మారాయి. తీష్ కుమార్ రెడ్డిని %బా=ఎ% రూ. 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, 2025 సీజన్‌లో మాత్రం నిలకడగా రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అతని అధిక రిటెన్షన్ ధరను పరిగణనలోకి తీసుకుంటే, జట్టు బలోపేతం కోసం నితీష్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతను 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, %బా=ఎ% అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609